# మెదడులో గడ్డ: ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి

**Brain tumour: warning signs not to ignore (adults and children)**

| తెలుగు | ENGLISH |
| --- | --- |
| **పెద్దవారిలో — వెంటనే వైద్యులను కలవండి** | **Adults: see a doctor promptly if** |
| మొదటిసారి మూర్ఛ రావడం — ఏ వయసులోనైనా | A first seizure (fit), at any age |
| కొత్తగా మొదలైన తలనొప్పి, ముఖ్యంగా యాభై ఏళ్లు దాటిన తర్వాత, లేదా ఎప్పుడూ ఉండే తలనొప్పి తీరు మారడం | A new headache, especially after 50, or a change in your usual headache |
| తలనొప్పితో పాటు వాంతులు; పడుకున్నప్పుడు లేదా దగ్గినప్పుడు నొప్పి ఎక్కువ కావడం | Headache with vomiting, or worse when lying down or coughing |
| ఒక వైపు చేయి లేదా కాలు బలహీనపడడం, మాట తడబడడం, చూపు మసకబారడం | Weakness of an arm or leg on one side, slurred speech or blurred vision |
| మతిమరుపు, ప్రవర్తనలో మార్పు, అయోమయం | Forgetfulness, a change in behaviour or confusion |
| క్యాన్సర్ వైద్యం తీసుకున్నవారికి కొత్తగా ఏ నరాల ఇబ్బంది వచ్చినా | Any new nerve or brain symptom in someone treated for cancer |

| తెలుగు | ENGLISH |
| --- | --- |
| **పిల్లలలో — ఆలస్యం చేయకండి** | **Children: do not delay if** |
| ఉదయం లేవగానే మళ్లీ మళ్లీ వాంతులు (నులిపురుగులు లేదా అజీర్తి అనుకోకండి) | Repeated vomiting on waking (do not assume worms or indigestion) |
| నిద్రలో నుంచి లేపే తలనొప్పి, లేదా ఆరేళ్ల లోపు పిల్లలకు తలనొప్పి | Headache that wakes the child, or any headache under 6 years |
| నడకలో తూలడం, తలను ఒక వైపు వంచి ఉంచడం | Unsteady walking, or holding the head tilted to one side |
| కొత్తగా మెల్లకన్ను, చూపు తగ్గడం | A new squint or poorer eyesight |
| నేర్చుకున్న పనులు మరచిపోవడం, చదువులో వెనుకబడడం | Losing skills already learned, or falling behind at school |
| పసిపిల్లల్లో తల పెద్దదవడం, మాడు ఉబ్బడం | In babies: a growing head or a bulging soft spot |

## గుర్తుంచుకోండి

| | Remember |
|---|---|
| ప్రతి తలనొప్పి మెదడులో గడ్డ కాదు — కానీ పై లక్షణాలు ఉంటే రంగు మందుతో చేసే ఎం.ఆర్.ఐ. స్కాన్ అవసరం. | Most headaches are not tumours — but with the signs above, a contrast MRI scan is needed. |
| సాధారణ సీటీ స్కాన్ బాగానే ఉన్నా లక్షణాలు తగ్గకపోతే మళ్లీ వైద్యులను కలవండి. | If symptoms continue after a normal plain CT scan, see the doctor again. |
| మెదడులో ఉంగరం ఆకారపు గడ్డ కనిపించిన ప్రతిసారీ అది క్షయ కాదు; అవసరమైతే ముక్క పరీక్ష చేయాలి. | A ring-shaped lesion in the brain is not always TB; a biopsy may be needed. |
| చాలా మెదడు గడ్డలకు, ముఖ్యంగా పిల్లల్లో, మంచి వైద్యం ఉంది. | Many brain tumours, especially in children, can be treated well. |

**సారాంశం:** మొదటిసారి మూర్ఛ, కొత్త లేదా మారిన తలనొప్పితో వాంతులు, బలహీనత, మాట లేదా చూపులో మార్పు, అయోమయం ఉంటే వైద్యులను కలవండి. పిల్లల్లో ఉదయం వాంతులు, తూలడం, తల వంచడం, కొత్త మెల్లకన్నును నిర్లక్ష్యం చేయకండి.

**In short:** A first seizure, a new or changed headache with vomiting, weakness, speech or vision changes, or confusion needs a doctor's check and usually an MRI. In children, repeated morning vomiting, unsteady walking, a head tilt or a new squint should never be dismissed. Many brain tumours are treatable.

**డాక్టర్ హరిత చిరమన** · Dr. Haritha Chiramana, MD, DM
C.R. Reddy Cancer Center, C.R. Reddy Superspeciality Hospital, Leela Mahal Road, Nellore · 0861 232 5344 · WhatsApp +91 79896 42272

ఈ కరపత్రం సాధారణ అవగాహన కోసం మాత్రమే; మీ వైద్యుల సలహాకు బదులు కాదు.
For general awareness only; it does not replace your doctor's advice.

drharitha.co.in/handouts/brain-tumour-warning-signs-telugu